భక్తిశ్రద్ధలతో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు

మేడ్చల్ : మేడ్చల్‌లో గాయత్రీ దేవి రూపంలో దర్శనమిచ్చిన గడిమైసమ్మ తల్లి

శామీర్‌పేట: తూంకుంటలోని గాయత్రీ మహాక్షేత్రంలో మహాలక్ష్మీ దేవి రూపంలో

ఘట్‌కేసర్: అన్నోజిగూడ గాయత్రీ ఆలయంలో అన్నపూర్ణ దేవి రూపంలో గాయత్రీ మాత దర్శనం

మేడ్చల్ కలెక్టరేట్ : రాంపల్లిలో మహాగౌరీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్న అమ్మవారు

బోడుప్పల్: అన్నపూర్ణదేవి అలంకరణలో మాతానిమిషాంబికాదేవి దర్శనం

కీసరగుట్టలో అన్నపూర్ణదేవిగా దుర్గామాత దర్శనం

రామంతాపూర్ గోఖలేనగర్‌లో ఊరపోచమ్మ అమ్మవారు లలితా దేవీ భక్తులకు దర్శనమిచ్చింది

కాప్రా: ఆదిత్యానగర్‌లోని విజయా హైస్కూల్‌లో గణపతి హోమంలో పాల్గొని పూజలు చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,స్కూల్ నిర్వాహకులు

ఉప్పల్: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ కృష్ణానగర్‌కాలనీలో అమ్మవారి ఆలయంలో దుర్గాదేవికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జె.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి పూజలు

జవహర్‌నగర్: కృష్ణానగర్‌కాలనీలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్లు లావణ్యసతీష్‌గౌడ్, పల్లపు రవి, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్

ఉద్యమకారుల భవిష్యత్ కోసం పోరాడదాం

జవహర్‌నగర్, అక్టోబర్ 6: పస్తులుండి తెలంగాణ సాధన కోసం ఉద్యమించిన తీరులా... ఉద్యమకారుల భవిష్యత్తుకోసం పోరాడదామని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్‌రావు పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పిన్నొజు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో ఆదివారం ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు చీమ శ్రీనివాస్‌రావు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటిస్థలం ఇవ్వాలని కోరారు. ఉద్యమకారులమంతా ఏకమై మన హక్కుల మనం సాధించుకుందామని పేర్కొన్నారు. అనంతరం జవహర్‌నగర్ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌చారి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్‌రావు సమక్షంలో ఉద్యమకారులకు ధ్రువపత్రం, జ్ఞాపికను అందజేశారు. ఈ

సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, పరుశురాం, ప్రకాశ్, నర్సింహ, మహేశ్, ఎల్లస్వామి, సిద్ధులుయాదవ్, వెంకటేష్‌గౌడ్, సోమయ్యగౌడ్, బాల్‌నర్సింహ, సిద్ధిరాములు, ఎంఎస్‌చారి, జెమ్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో నవదుర్గా అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

మద్యం బాబుల ఆగడాలను అరికట్టాలి

రోడ్డుపై మద్యం సీసాలను పగులగొట్టిన మందుబాబులు

మేడ్చల్, అక్టోబరు 6: మేడ్చల్ పట్టణంలోని కేఎల్‌ఆర్ వెంచర్‌లో ఉన్న పలు రోడ్లు తాగుబోతులుగా అడ్డాగా మారాయి. ప్రతి రోజు తాగుతూ బీభత్సం సృష్టిస్తున్నారు. రాత్రి 7 దాటింటే చాలు మందు బాబులు మద్యం సీసాలతో రోడ్లపైకి చేరుకొని మద్యం తాగుతున్నారు. మద్యం మత్తులో ఒకరితో ఒకరు గొడవ పడుతూ గట్టిగా అరుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా ఏం చేస్తున్నామో తెలియని మైకంలో మద్యం సీసాలను రోడ్లపై పగులు గొడుతున్నారు. కేఎల్‌ఆర్ వెంచర్‌లోని రోడ్లను ప్రతి రోజు పట్టణంలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు ఉదయం పూట వాకింగ్ చేస్తారు. ఆరోగ్య పరిరక్షణకు వాకింగ్ చేస్తున్న వారికి రోడ్లపై పగిలిన మద్యం సీసాలతో ఇబ్బంది పడుతున్నారు. మద్యం బాబుల ఆగడాలను అరికట్టేందుకు అధికారుల చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రామంతాపూర్‌లో విజయదశమి ఉత్సవ ర్యాలీ

రామంతాపూర్,అక్టోబర్ 6: ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం రామంతాపూర్ పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన విజయదశమి ఉత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. ఆరోరాకాలేజీ వద్ద స్వాగత వేదిక నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న సభ్యులకు ఘనంగా స్వాగతం పలికారు. ముఖ్యఅతిథలగా హాజరైన అరోరా కళాశాల విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నిమ్మటూరి రమేశ్‌బాబు, తెలంగాణ ప్రాంత సహప్రచారక్ ప్రభుకుమార్‌జీ,భాగ్ సంచాలక్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఉప్పల్‌మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ఆధ్వర్యంలో నిర్వహించిన విజయదశమి ర్యాలీ విశిష్టమైందన్నారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ హనుమంతారావు.చంద్రమౌళి,తిండేరు సురేఖ,సోమశీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రామంతాపూర్‌లో నిర్వహించిన విజయదశమి ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

హైడ్రా బాధితులకు అండగా ఉంటాం

దుండిగల్, అక్టోబర్ 6 : హైడ్రా పేరిట పేదలకు అన్యాయం చేస్తే సీపీఎం చూస్తూ ఊరుకోదని, పేదల పక్షాన నిలబడి న్యాయం జరిగే వరకు పోరాడుతామని కుత్బుల్లాపూర్ మండలం సీపీఎం కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. ఆదివారం మండల మహాసభ షాపూర్‌నగర్‌లోని కామ్రేడ్ కమలాకర్‌రెడ్డి ప్రాంగణంలో నిర్వహించారు. జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలపై నియంత్రణ లేకుండా పేదలపై భారం మోపుతుందన్నారు. వరద సహాయక చర్యల్లో ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను చిన్నచూపు చూపుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలకు అధికమొత్తంలో నిధులు మంజూరు చేస్తూ

షాపూర్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద సీపీఎం పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ 6 గ్యారంటీలను అమలు చేయాలని, మూసీ సుందరీకరణ పేరుతోటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా పేదల ఇండ్లు కూల్చడం అమానుషమని వాపోయారు. పార్టీ పతాకం ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా కీలుకాని లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులుగా పసుల అంజయ్య, బి.సత్యం, రావుల స్వాతి, ఈ.దేవదానం, డి.కరుణాకర్, ఎండీ జాకీర్ హుస్సేన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏ అశోక్, పార్టీ సభ్యులు కె.హరిప్రసాద్, జి.వెంకన్న, కె.బీరప్ప, పి.శంకర్, ఆర్.లక్ష్మి, ఆంజనేయులు, కె.మల్లారెడ్డి పాల్గొన్నారు.

టీ-హబ్‌లో 'ఉపాధి ఏఐ' సదస్సు ముగింపు

ఉపాధి ఏఐ సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

కొండాపూర్,అక్టోబర్ 6 : తెలంగాణ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాలెడ్జ్ సిటీలోని టీ -హబ్‌లో రెండు రోజుల పాటు 'ఉపాధి ఏఐ' సదస్సును నిర్వహించారు.

కృతిమ మేధస్సు ద్వారా సంస్థలు, ప్రభుత్వ భాగస్వామ్యం, విద్యా విధానంలో మార్పులపై నిపుణులు చర్చించడంతో పాటు సలహాలు, సూచనలను అందజేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జయరాం తెలిపారు. ప్రస్తుతం ఏఐ ఆధారి త కృత్రిమ మేధస్సు ప్రాచుర్యం సాధిస్తుందని, యువత ఏఐ ఆధారిత టెక్నాలజీలను అందిపుచ్చుకోవాలన్నారు.హెచ్ఆర్ సిబ్బంది, ఉద్యోగాన్వేషణలో ఉన్న యువతకు ఈ సదస్సు ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేయడం అభినందనీయం

రక్తదాన శిబిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 6: యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. ఆదివారం చింతపట్ల వెంకయ్య పార్క్‌లో ప్రింట ర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 12వ వార్షికోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి,అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, శ్రావణ్‌కుమార్, అంబటి శ్రీనివాస్, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరు అదృశ్యం

మియాపూర్ , అక్టోబర్ 6 : మియాపూర్ ఠాణా పరిధిలోని న్యూ కాలనీకి చెందిన ఆరేండ్ల లక్కీ మూడు రోజుల క్రితం తప్పిపోయినట్లు మియాపూర్ పోలీసులు ఆదివారం తెలిపారు. మెట్రో సమీపంలో ఆడుకుంటూ తప్పిపోయినట్లు, బాలుడికి మాటలు రావని, చెవులు వినిపించవన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

– అనారోగ్యంతో గుర్తు తెలియని వ్యక్తి (40) మియాపూర్ కూడలిలో శనివారం మృతిచెందినట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బొటానికల్ గార్డెన్‌లో వన్యప్రాణి వారోత్సవాలు

శేరిలింగంపల్లి,అక్టోబర్6: కొత్తగూడ బొటానికల్ గార్డెన్‌లో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు సైక్లింగ్, ట్రెజర్ హంట్, ఫొటోగ్రఫీ పోటీలు, బర్డ్‌వాక్ నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు పాల్గొని సందడి చేశారు. ఉదయం ఫొటోగ్రఫీ పోటీల్లో 18 మంది, సైక్లింగ్‌లో 48 మంది పాల్గొన్నట్లు ఎకో టూరిజం డైరెక్టర్ రంజిత్ నాయక్ పేర్కొన్నారు.

సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న నగరవాసులు

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

చెక్కును లబ్ధిదారుకు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట, అక్టోబర్ 6 : సీఎం సహాయనిధి పేదలకు వరమని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల పరిధిలోఇన అలియాబాద్‌లోని పోకర్ణ కంపెనీలో పని చేస్తున్న వైకుంఠరావు అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.60వేల చెక్కును ఆయన కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఆదివారం క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మన్మథచారి, గౌస్ పాషా, ఇమ్రాన్, పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

తుర్కపల్లిలో టీపీఎల్ సీజన్-2 టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

శామీర్‌పేట, అక్టోబర్ 6: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని స్థానిక ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మండల పరిధి తుర్కపల్లి గ్రామంలో తుర్కపల్లి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీపీఎల్ సీజన్-2 టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్, మాజీ సర్పంచ్ రవీందర్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి, కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు యూసప్‌బాబా, శ్రీనివాస్, ఆర్గనైజర్లు వెంకటేశ్, బిక్షపతి, వహాబ్, శ్రీకాంత్, ప్రసాద్, సాయి, అశోక్, శ్రీనివాస్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భరతనాట్యం

ఉప్పల్ మినీ శిల్పారామంలో చిన్నారుల భరతనాట్య భంగిమ

రామంతాపూర్,అక్టోబర్ 6: ఉప్పల్ మినీ శిల్పారామంలోఆదివారం చిన్నారుల భరత నాట్య ప్రదర్శన ఆహూతులను ఎంతో ఆకట్టుకుంది. సత్యసాయి అకాడమీ గురువు చంద్ర శేఖర్ శిష్య బృందం కూచిపూడి నాట్యం అలరించింది. గజవదన,బ్రహ్మంజలి,వరవీణా,శృంగారలహరి,కామాక్షిస్తుతి,సరస్వతి కీర్తన,అష్టలక్ష్మి,చంద్రచూడ, దుర్గస్తుతి కీర్తనలు ప్రదర్శించారు. మహిళా సిబ్బంది బతుకమ్మను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు.

గురుకుల్ మైదానంలో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

ఘట్‌కేసర్,అక్టోబర్6: ఘట్‌కేసర్‌లోని గురుకుల్ మైదానంలో ఆదివారం మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.జనచైతన్య సేవా సమితి,స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో బర్ల పద్మమ్మ జ్ఞాపకార్థం స్థానిక మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ పావని హాజరై ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

కీసరలో 27న బోనాలు

కీసర, అక్టోబర్ 6: కీసరలో ఈనెల 27న బోనాల వేడుకలను నిర్వహించనున్నారు. ఆదివారం కీసరలో గ్రామ పురోహితుల సమక్షంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నిర్ణయించారు.

మైత్రీనగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

కేపీహెచ్‌బీ కాలనీ, అక్టోబర్ 6 : మైత్రినగర్ కాలనీలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం మైత్రినగర్‌లో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కాలనీ సంక్షేమ సంఘంతో కలిసి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మైత్రినగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీలో అధ్యకుడిగా టి.అర్జున్‌రావు. ప్రధాన కార్యదర్శిగా ఎం.నవీన్‌కుమార్, కోశాధికారిగా సి.లక్ష్మీనారాయణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఈ.మాణిక్యం, ఉపాధ్యక్షులుగా ఈ.సాయికుమార్, షీలా రాజవ్, జాయింట్ సెక్రటరీలుగా సతీశ్‌కుమార్, రవికిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి.మహిపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వి.బ్రహ్మచారి, మనోజ్ బాంగ్, సరిత సోని, కె.సత్తిరెడ్డి, ఆర్.స్వామి, అడ్వైజర్లుగా కులశేఖర్, నారాయణరెడ్డి ఎన్నికైయ్యారు. కార్యక్రమంలో కాలనీ సీనియర్ నాయకులు జగ్గారావు, కేశిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కీసరగుట్టలో డిప్యూటీ కమిషనర్ పూజలు

కీసర, అక్టోబర్ 6: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని మల్కాజిగిరి డిప్యూటీ కమిషనర్ పద్మజా దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ, ఈఓ సుధాకర్‌రెడ్డి పద్మజా దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.


డిప్యూటీ కమిషనర్ పద్మజాను సన్మానిస్తున్న ఆలయ చైర్మన్‌తదితరులు